క్లుప్తంగా

ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో తనిఖీలు



స్కూల్‌బస్సును తనిఖీ చేస్తున్న డీటీఓ లావణ్య, మిర్యాలగూడ ఎంవీఐ చంద్రశేఖర్‌గౌడ్

మిర్యాలగూడ : మిర్యాలగూడలోని పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను బుధవారం డీటీఓ లావణ్య, మిర్యాలగూడ ఎంవీఐ చంద్రశేఖర్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న, అటెండర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు లేని తొమ్మిది బస్సులపై కేసులను నమోదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఎంవీఐ కార్యాలయంలో వారు విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు రవాణా శాఖ నిబంధనలను పాటించాలన్నారు. ప్రతి బస్సుకు ప్రాక్సిమిటీ మిర్రర్ ఏర్పాటు చేయాలని, అటెండర్‌ను బస్సులో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఏఎంవీఐ సోనిప్రియా, భాస్కర్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం



టీవీని ప్రారంభిస్తున్న ఎంఈఓ బాలునాయక్

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి ఎంపీపీఎస్‌కు పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు ఎస్‌కె.సలీమా అందజేసిన రూ.20వేల విలువ గల టీవీని ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు డిజిటల్ విద్యను బోధించడానికి టీవీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు దాతలు సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు

చందంపేట : మండలంలోని కంబాలపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ప్రజలు కొన్ని రోజులుగా తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ఏర్పుల గోవిందుయాదవ్ తన సొంత ఖర్చులతో బుధవారం గ్రామంలో బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీరాములు, సతీష్, రమేష్, అంజయ్య, దాసు, కోటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందించాలి



వినతిపత్రం అందిస్తున్న ఎఫ్ఏలు

పెద్దవూర: మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు ఎల్లయ్య బుధవారం ఎంపీడీఓ ఉమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెలా వేతనాలు ఇవ్వాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీను, రాంబాబు, హరిలాల్, నాగ, భరత్, సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.

బీసీ భవనంలో మౌలిక వసతులు కల్పించాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మహాత్మా జ్యోతిరావ్‌పూలే (బీసీ) భవనంలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేత కోల సైదులు మాట్లాడుతూ బీసీ భవనంలో సరైన వసతులు లేకపోవడంతో బీసీ సంఘాలు సమావేశాలను నిర్వహించుకునే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. భవనంలో తాగునీటి వసతి, పర్నీచర్‌తో పాటు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. భవనం చుట్టూ కుంగకుండా ఉండేందుకు బండలు వేయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, మాజీ కౌన్సిలర్ మహ్మద్ ఇలియాస్, చిలుకూరి శ్యాం, నాగభూషణం ఉన్నారు.

ఉపాధి కూలీలకు ఇ-కేవైసీ

- ఇక ఫేస్ రికగ్నైజేషన్‌తో హాజరు
- కొనసాగుతున్న నమోదు ప్రక్రియ
- సాగర్ నియోజకవర్గంలో 60.65 శాతం పూర్తి

హాలియా : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖ ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఇ-కేవైసీ) పద్ధతిని ప్రవేశపెట్టింది. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. సాగర్ నియోజకవర్గంలో ఇంకా 39.35 శాతంపైగా ఉపాధి కూలీలు ఇ-కేవైసీ చేసుకోవాల్సి ఉంది. సిబ్బంది ఉపాధి కూలీల ఇళ్లకు వెళ్లి ఇ-కేవైసీ నమోదు చేస్తున్నారు. ఇ-కేవైసీ చేయడం వల్ల కూలీల హాజరు కచ్చితంగా నమోదవుతుంది. హాజరును ఫేస్ రికగ్నైజేషన్‌తో తీసుకుంటారు.

ఉపాధి కూలీల వద్దకే సిబ్బంది..

నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో 87,299 మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు. ఇందులో 52,948 మంది ఇ-కేవైసీ పూర్తి చేసుకున్నారు. మొత్తం 60.65 శాతం నమోదు పూర్తయింది. ఇంకా 34351 మంది మిగిలి



ఇ-కేవైసీ చేస్తున్న ఈజీఎస్ సిబ్బంది

ఉన్నారు. అనుముల మండలంలో మొత్తం 9304 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 5204 మంది కూలీలు ఇ కేవైసీ చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 55.93 శాతం నమోదు పూర్తయ్యింది. పెద్దవూర మండలంలో మొత్తం 14,937 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 10,091 మంది కూలీలు ఇ కేవైసీ చేసుకున్నారు. మండలంలో 67.56 శాతం నమోదు పూర్తయ్యింది. తిరుమలగిరి (సాగర్) మండలంలో మొత్తం 16,571మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 10,793 మంది కూలీలు ఇ కేవైసీ చేసుకున్నారు. మండలంలో 65.13 శాతం నమోదు పూర్తయ్యింది. త్రిపురారం మండలంలో మొత్తం 16,892 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 10,881 మంది కూలీలు ఇ కేవైసీ చేసుకున్నారు. మండలంలో 64.42 శాతం నమోదు పూర్తయ్యింది. నిడమనూరు మండలంలో మొత్తం 15,380 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 8311 మంది కూలీలు ఇ కేవైసీ పూర్తి చేసుకున్నారు. మండలంలో 54.04 శాతం నమోదు పూర్తయ్యింది. గుర్రంపోడు మండలంలో మొత్తం 14,165 మంది ఉపాధి హామీ కూలీలు ఉండగా ఇందులో 7668 మంది కూలీలు ఇ కేవైసీ పూర్తి చేసుకున్నారు. మండలంలో 54.14 శాతం నమోదు పూర్తయ్యింది. మిగతా వారు ఇ-కేవైసీ పూర్తి చేయడానికి ఈజీఎస్ సిబ్బంది ఉపాధి కూలీల ఇంటి వద్దకు వెళ్తున్నారు. కొద్ది రోజుల్లో 100 శాతం పూర్తి చేయనున్నట్లు ఈజీఎస్ ఏపీఓ తెలిపారు.

ఇ-కేవైసీ తప్పనిసరి

> ఉపాధి హామీ కూలీలు ఇ-కేవైసీ పూర్తి చేసుకుంటేనే పని కల్పిస్తారు. ఇ-కేవైసీ లేకుంటే మస్టర్ వేయడం సాధ్యం కాదు. ఉపాధి హామీ కూలీలు అందరూ వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద ఇ-కేవైసీ చేసుకోవాలి.
> –బాలకృష్ణ, ఏపీడీ, మిర్యాలగూడ డివిజన్

బీసీ రిజర్వేషన్ల సాధనకు పోరుబాట



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

దేవరకొండ: బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలోనే పోరుబాట పట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహ్మారెడ్డి పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేవరకొండ పట్టణంలో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు వారి పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా దేవేంద రెడ్డి, నూనె రామస్వామి, వలమల్ల అంజనేయులు, పల్లా రంగారెడ్డి, వెంకట్రాములు, యాదయ్య, వెంకటయ్య, వెంగళయ్య, అనిత, శ్రీను, యాదయ్య, కోటేష్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యమానికి సిద్ధం కావాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ బీసీ ఉద్యమానికి విద్యార్థులు సిద్ధం కావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అణచివేస్తున్నాయని ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించేవరకు ప్రభుత్వంపై ఉద్యమించడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కా నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి గంగాధర్, రమేష్, శంకర్, నవీన్ ఉన్నారు.



మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

రేపు ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల మహాసభ

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపులో గల కళాభారతిలో 17వ తేదీన ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల నల్లగొండ రీజినల్ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.గోపయ్య గౌడ్, ఎల్‌కే రెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా వారు మాట్లాడుతూ.. ఈ మహాసభకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారులు బీవీ.కోటయ్య, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజయ్య, ఎస్.బుచ్చిరెడ్డి, రీజియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, పీవైరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో రిటైర్డు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ జవాన్ల వార్డులు మార్పు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలోని వార్డులను రెండు భాగాలుగా చేసి వన్ టౌన్‌లో ఉన్న జవాన్లను టూ టౌన్‌లోకి, టూ టౌన్‌లో ఉన్న జవాన్లను వన్ టౌన్‌లోకి మార్పుతూ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉండగా ఆయా వార్డుల్లో 12 మంది జవార్లు ఉన్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు జవాన్లను మార్పు చేసినట్లు తెలిపారు. వన్ టౌన్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి, టూ టౌన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ పర్యవేక్షణలో 12 మంది జవాన్లకు వార్డులకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



అబ్దుల్‌కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు

మిర్యాలగూడ : పట్టణంలోని బంగారుగడ్డలో గల కైరోస్ కాన్సెప్ట్ స్కూల్‌లో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డాక్టర్ మునీర్ అహ్మద్.. అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యాదగిరి, అమీర్ అలీ, సోహెల్, రఫీ, షాహీర్, ఖాజా నుమాన్, ఫహీం, వరలక్ష్మి, రహీమున్నీసా, రేష్మా, అఫాన్, సఫీయున్నీసా, గోవర్ధనమ్మ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీఓల అధ్యక్షుడిగా పోషయ్య

త్రిపురారం : గ్రామ పాలన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం త్రిపురారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్రిపురారం మండల జీపీఓ సంఘం అధ్యక్షుడిగా దుగ్గెపల్లి క్లస్టర్ జీపీఓ వల్లపట్ల పోషయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురువయ్య, ఉపాధ్యక్షుడిగా పల్ల ప్రవీణ్, కోశాధికారిగా బానోతు రవీందర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని తహసీల్దార్ గాజుల ప్రమీల శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ గుండెబోయిన సైదులు, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది అవిరెండ్ల సైదులు, చిలుకల సైదులుయాదవ్, పగడాల సైదులు, నరసింహారావు, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు శిక్షణ

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్‌కు జీడి గోయెంక యూనివర్సిటీ ఎలక్ట్రికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో హావెల్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హావెల్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రీజనల్ సేల్స్ మేనేజర్ కామేష్ నరసింహారావు మాట్లాడేతూ మార్కెట్‌కు అనుగుణంగా ఎలక్ట్రికల్స్ వర్క్‌లో వస్తున్న నూతన మార్పులను నేర్చుకోవాలన్నారు. శిక్షణ అనంతరం వర్కర్స్‌కు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో హావెల్స్ ఏరియా ఇన్‌చార్జ్ జి.దేవి వరుణ్, నిర్వాహకులు రొట్టెల సందీప్‌గౌడ్, గాలి శివకుమార్, వనపర్తి నరేష్, ట్రైనర్ నీలకంఠం శివశంకర్ నల్లగొండ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు నాగయ్య, గోలి శ్రీను, వరికుప్పల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మిర్యాలగూడ టౌన్ : తడకమళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వాణి

మిర్యాలగూడ టౌన్ : ప్రతిఒక్కరూ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని తడకమళ్ల అంగన్‌వాడీ కేంద్రం-4లో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రకృతి సిద్ధంగా దొరికే ఆకుకూరలు, కూరగాయాలు ఆరోగ్యకరమని, ప్రతి ఇంట్లో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గంగు మాధవి, ఎస్‌కే మోహరున్నీసా, బి.భారతి, ఎండీ అబిదా, జ్యోతి, అంతమ్మ, లక్ష్మి, ఆయా అంజమ్మ, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కేజీబీవీలో పోషణ మాసోత్సవం

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అజహర్, సూపర్‌వైజర్ నాగమణి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ నాగలక్ష్మి, ఏఎంఎం ముత్యాలమ్మ, కవిత, అంగన్‌వాడీ టీచర్లు శోభ, రమాదేవి, మణెమ్మ, సరిత తదితరులున్నారు.

పోషకాహారంపై అవగాహన

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలం గుమ్మడవల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 6, 7 తరగతుల విద్యార్థులకు చిరుధాన్యాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం చిరుధాన్యాల వాడకం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, అంగన్‌వాడీ టీచర్ అరుంధతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనతను జయించొచ్చు

మాడుగులపల్లి : విద్యార్థినులు పోషకాహారం తీసుకొని రక్తహీనతను జయించవచ్చని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు రక్తహీనతపై ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటమ్మ, తహసీల్దార్ సరోజని కవిత, డీటీ సైదులు, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు లక్ష్మి, పరిమి రజిని, నాగమణి, రమణి, ఆశ్రిత, ఎన్‌జీఓ కవిత, హెల్త్ సూపర్‌వైజర్ సుభాస్తిని, ఏఎన్ఎం స్లివ నక్షత్ర, కవిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనత దూరం

గుర్రంపోడు : గర్భిణులు, బాలింతలతోపాటు ఐదేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం అందించడం వల్ల రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని గుర్రంపోడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ అన్నారు. బుధవారం గుర్రంపోడు మండలంలోని పోచంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం భాస్కర్ రావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కృష్ణారెడ్డి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న సూపర్‌వైజర్



మాడుగులపల్లి : అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ



గుర్రంపోడు : అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



దేవరకొండ: సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

- ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. బుధవారం దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సబ్సిడీ వేరు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందేలా విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో రైతుకు వంద కేజీల చొప్పున వేరుశనగ విత్తనాలను ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, మారుపాకల సురేష్‌గౌడ్, జాన్‌యాదవ్, శిరందాసు కృష్ణయ్య, రుక్మారెడ్డి, వెంకటేష్‌గౌడ్, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ, సీత్యానాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

అ.. అంటే అమ్మ..

దేవరకొండ: అ...అంటే అమ్మ...ఆ..అంటే ఆవు... అంటూ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. బుధవారం దేవరకొండ పట్టణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకమాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులను ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాలు నేర్పించారు.

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ : పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. నెల రోజులపాటు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పాడి రైతులు తమ పశువులను పశువైద్యశాలకు తీసుకొచ్చి టీకాలు వేయించాలని సూచించారు. వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకొని రసాయన ఎరువులను తగ్గించాలని రైతులను కోరారు. తద్వారా బలమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, అప్పనబోయిన వెంకటయ్య, తలకొప్పుల సైదులు, జంగిలి లింగయ్య, జిట్టబోయిన వెంకన్న, నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పశువైద్యులు జె.వెంకట్‌రెడ్డి, ఎం.శంకర్‌రావు, జ్ఞానేశ్వర్ ప్రసాద్, దుర్గ రమాదేవి, సందీప్, నాగేందర్, చిరంజీవి, జానిపాషా, కృష్ణ, పాడి రైతులు పాల్గొన్నారు.



గాలికుంటు నివారణ టీకాల పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



దోనియాలలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి

పశువులకు టీకాలు తప్పనిసరి

కొండమల్లేపల్లి: పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి నాగయ్య అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండలంలోని దోనియాల గ్రామపంచాయతీలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎల్ఎస్ఏ పాత్లావత్ నిర్మల, గోపాల మిత్రలు భూతరాజు సైదులు, వెంకటయ్య, రావుల కోటేష్, గుండాల కొండల్, బాతుక రామకృష్ణ, కల్లు వెంకటరెడ్డి, దాసరి సత్యనారి, గుండాల శ్రీను, అందుగుల రామాంజనేయులు, ఇడమోని సైదులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: పశువులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి సోకకుండా కొండమల్లేపల్లి పరిధిలోని దోనియాల గ్రామంలో జిల్లా అధికారి జి.వి. రమేష్, మండల పశువైద్యాధికారి జి.నాగయ్య ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నిర్మల, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్‌లో చేరికలు



సభ్యత్వాలు అందజేస్తున్న టీఆర్‌వీకేఎస్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీఎస్)లో ఎఫ్ఎం గ్రేడ్- 1 గా పనిచేస్తున్న దార ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రూపావత్ సూర్య బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) లో చేరారు. వీరితో పాటు వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు విష్ణువర్ధన్, ముడావత్ బిక్కోజి నాయక్, రూపావత్ రంజిత్‌కుమార్, రామకృష్ణ, గణేష్, నాగమణిలు.. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి యూనియన్ సభ్యత్వాలు అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు రమేష్, బోదెడ్ల శ్రీనివాస్, వైటీపీఎస్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లె వీరనారాయణ, నాదెళ్ల రవికుమార్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రవీందర్‌రెడ్డి, నాయకులు రాశేఖర్, అజ్మీరా చంద్రశేఖర్, రాంబాబు ఉన్నారు.

మాదకద్రవ్యాలతో సమాజానికి హానికరం



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న హెచ్‌ఎం

గుర్రంపోడు : మాదకద్రవ్య రహిత సమాజాన్ని ఏర్పరచడంలో ప్రతిఒక్కరూ సహకరించాలని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కత్తి యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సిగరెట్, గుట్కా, గంజాయిలకు దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాలపై సమాజానికి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య, దస్తగిరి, శ్రీనివాస్, వైద్యసిబ్బంది రాజబాబు, సునీత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంలతో జలకళ



అలుగుపోస్తున్న ఆగామోత్కూర్ చెక్‌డ్యాం

మాడుగులపల్లి : మండలంలోని పాలేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు వర్షాకాలంలో నీరు అలుగుపై నుంచి పొంగిపొర్లుతున్నాయి. గతంలో వర్షాలు పడుతున్న సమయంలో పాలేరుకు వరద పోటెత్తి వృథాగా వెళ్లి కృష్ణా నదిలో కలిసేది. గత ప్రభుత్వం రూ.16కోట్ల నిధులతో పాలేరు వాగుపై మండలంలోని ఆగామోత్కూర్, బొమ్మకల్, కల్వలపాలెం గ్రామాల వద్ద చెక్‌డ్యాంలను నిర్మించడంతో మండలంలోని సుమారు 15 గ్రామాల్లో భూగర్భజలాలు సమృద్ధిగా పెరిగాయి. దీంతో వర్షాభావ పరిస్థితిలో సైతం రైతులు భూగర్భజలాలను ఆధారంగా చేసుకొని పంటలను పండించుకుంటున్నారు. కాగా వేసవికాలంలో సైతం చెక్ డ్యాంలలో నీరు ఉంటుండడంతో రైతులు పండించుకోవడంతోపాటు పశువులు, జీవాలకు దాహార్తిని తీరుస్తున్నాయి. చెక్‌డ్యాంల నిర్మాణం వల్ల నిండుకుండలా నీరు ఉంటుండడంతో తమ పంటలకు ఢోకా లేదని పుష్కలంగా పండించుకుంటున్నామని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.